మినీకథ

# హమ్మో! హమ్మయ్యో

తెనాలి నుంచి విజయవాడకు ఆర్టీసీ బస్సు ఎక్కి కూర్చున్నాడు సుబ్బారావు.

సుబ్బారావు ఒక ఇంజనీరు. ఎప్పుడో పాతకాలం నాటి భావాలు కలవాడు.

ఇప్పుడొస్తున్న నూతన టెక్నిక్‌లు, నూతన విషయాలు ఆయనకు పట్టవు. ఆయనను ఇల్లుకు ప్లాన్ వేసియ్యండీ అంటే బి.సి. సైపులో ప్లాన్ వేసుకు వచ్చేవాడు. దానికి అందంగా 'వాస్తు' అని నామకరణం చేసి - ఈ ఇంట్లో వుండే వారికి సకల ఐశ్వర్యములూ కల్గుతాయి - చాలా శుభం కలుగుతుంది-మోడ్రన్ ఇళ్ళల్లో వుండే వారికి మెంటల్ పీస్ ఉండదు. ఆ ఇళ్ళు వాస్తుకు చాలా దూరం -అంటూ ముసలి కబుర్లు చెపుతాడు. ఆయన వయస్సు అరవైకి దగ్గరలోనే వుంది. వాస్తు, మానసిక ఆనందం కావాలనుకునే వాళ్ళకు సుబ్బారావు అవసరం ఎంతయినా వుండేది. పురావస్తు ప్రదర్శనశాలల్లో ఉండేవిధంగా ఆయన కట్టించిన భవంతులు ఉంటుండేవి. ఆ భవంతుల్లో వుండే వారి 'మానసిక ఆనందం' చూసి మురిసిపోతుంటాడు సుబ్బారావు. మోడ్రన్ ఇల్లు అన్నా, బిల్డింగ్ అన్నా, ఆయన పరమ చికాకుపడ్తుంటాడు. కారణం- ఆయన చాలా పాత ఇంజనీరు... ఇప్పుడిప్పుడే వస్తున్న ఈ కుర్ర ఇంజినీర్ల ధాటికి ఆయన తట్టుకోలేకపోతున్నాడు. అందుకే వాస్తు అనీ, మంత్రం అనీ, తంత్రం అనీ, పూజలనీ, హోరములనీ - తన క్లయింట్స్‌ను మభ్యపెట్టి వాళ్ళ చేత తను లాభం పొందుతుండేవాడు.

ఎక్కడ చూసినా 'చాదస్తపు బిల్డింగులు' కనపడుతుంటే కుర్ర ఇంజినీర్లు మతులు పోగొట్టుకుంటున్నారు. ఈ సుబ్బారావుకు ఇంత బిజీ ఏమిటి? ఈయన ఎంత చెత్త ప్లాను వేసినా ప్రతి వాడు పూజ చేసుకుని, కొబ్బరికాయ కొట్టి, ఆ ప్లానుకు దణ్ణం పెట్టి తీసుకుపోతున్నారు. తామెంత వాస్తు ప్రకారం, మోడ్రన్‌గా అత్యాధునికంగా కడ్తున్నా... చిర్రుబుర్రు లాడుతూ ప్లాన్లు తీసుకుపోతున్నారేమిటీ? అని. అందుకే ఆయన పై వేశారు కన్ను.

ఆ బస్సులో ఆయన సీటు వెనక చేరారో ముగ్గురు కుర్ర ఇంజినీర్లు.

సుబ్బారావు చెప్పుకుపోతున్నాడు తన ప్రక్కనున్న క్లయింట్‌తో కళ్ళు మూసుకొని మధురంగా!

'నేడు వస్తున్న కుర్ర ఇంజనీర్లకు తూర్పు ఎటో, పడమర ఎటో తెలియదు. ఏదో మోడ్రన్ మోడ్రన్ అంటూ పిచ్చి పిచ్చి ఎలివేషన్లతో అట్టహాసం చేయడం తప్ప ఏమీ తెలియదు- నేను అట్లా కాదు. నాతపఃశ్శక్తితో నా వాస్తు ప్రావీణ్యంతో- నా పాతిక సంవత్సరాల వైపుణ్యంతో ప్లాన్ ఇస్తాను. ముందుగా దంపతులు వాస్తు పురుషునికి పూజ చేయాలి. వేనే మంత్రాలు చదువుతాను. తర్వాత ఈశాన్య భాగాన... ఖాళీ ఉండాలి... మత్స్య యంత్రం వేస్తాను కుబేర యంత్రం ఇస్తాను... దీంతో... ఓహో... సిరి... సిరి... సిరి... ఇలా చెప్పకుపోతున్న సుబ్బారావు కథంతా వెనకనున్న ఇంజనీర్లూ పళ్ళు పటపట నూరారు.

అంతే!

బస్సువిజయవాడ చేరింది. సుబ్బారావు ఇంటికి చేరాడు. మర్నాడే ఆ వీధి నిండా బోర్డులువెలిశాయ్. ప్రతి ఇంజినీరు ఇంటి ముందు ఇలా...

వాస్తు శిల్పి X X X Xఎమ్.ఇ.,

పురాతన వాస్తు శిల్పంతో నూతనత్వాన్ని జోడించి - అద్భుత మహిమాన్వితమైన యంత్ర ప్రతిష్ఠలతో- అత్యాధునికమైన ప్లానులు తయారుచేసి ఇవ్వబడును. ప్రపంచ ప్రసిద్ధులైన వాస్తు శిల్పులతో, యంత్ర విరాట్‌ల సలహాల ననుసరించి మీ మీ స్వీట్ హోమ్‌లు తయారుచేసి ఇవ్వగలము.

అంతే!

పాపం!

సుబ్బారావు... ఓల్డు బి.ఇ.... మంచం పట్టాడు.

—ప్రషాడార్క్


# ఎల్లప్పుడూ ఇంటా బయటా - మీకు అందుబాట్లో ఉండేవి ప్రకాష్ లైట్స్

కరెంటు లేని సమయంలో కళ్ళు మిరు మిట్లు గొలిపే వెలుగునిస్తాయి ప్రకాష్‌లైట్స్




ప్రకాశ్ లైట్స్ ఎసి డిసి లాంతర్లతో సైతం అనేక సైజులలో, రంగులలో నమూనాలలో దొరుకుతున్నాయి. సొగసైన ఆకారంలో దీర్ఘకాల మన్నికకు, వినియోగానికి నాణ్యమైన, గట్టిదనం గల పరికరాలతో తయారు చేయబడ్డాయి. అంజలీ కిచెన్‌వేర్ తయారీదారుల ప్రత్యేక కానుక ప్రకాశ్ లైట్స్. అన్ని జనరల్, ఎలక్ట్రికల్, నావెల్టీ దుకాణాలలోనూ లభిస్తున్నాయి.

**Prakash**

Distributors for Andhra Pradesh
**Mahavir Combines**
5-9-1115, Kanchenjunga Complex, King Kothi Road,
Hyderabad-500 001.
Tel: 231198, 235856